మధువన్ | **రక్షా బంధన పర్వము** | ఆగస్టు 2014

**సందర్భంగా**

**హృదయపూర్వక శుభాకాంక్షలు**



విశ్వ రక్షకుడైన అవ్యక్త బాప్‌దాదాకు అతి ప్రియ సంతానము, సదా ఒక్కరి శ్రేష్ఠ మతంపై నడిచేవారికి, ఐక్యత అను సూత్రంలో బంధింపబడి ఉన్నవారికి, మాయాజీత్ సో జగత్‌జీత్ పిల్లలకు, బాబా కనుపాపలకు, సర్వ నిమిత్త టీచర్ అక్కయ్యలకు మరియు దేశవిదేశాలలో ఉన్న బ్రాహ్మణ కులభూషణులకు,

ఈశ్వరీయ స్నేహ సంపన్న మధుర ప్రియ స్మృతులతో పాటు రక్షాబంధన పావన పర్వము సందర్భంగా అందరికీ చాలా-చాలా హృదయపూర్వక శుభాకంక్షలు.

పరమ పవిత్రుడు, భోలానాథుడు అయిన శివబాబా, భాగ్యశాలి ఆత్మలైన మనందరినీ తమ ప్రేమ సూత్రంలో బంధించి, పవిత్రంగా అయి ఇతరులనూ పవిత్రంగా చేసే శక్తిని మనకిచ్చారు. మనం కేవలం ధైర్యము అనే ఒక్క అడుగు వేసాము, అందుకు రిటర్న్‌గా మన మధురమైన బాబా మనకు పదమాల సహకారాన్ని అందించి మనల్ని మాస్టర్ సర్వశక్తిమంతులుగా, తమ సమానంగా తయారుచేసారు. సర్వ గుణాలు, సర్వ కళలు మరియు సర్వ శక్తులతో బాబా తమ పిల్లలను ఎంత సంపన్నంగా చేస్తున్నారంటే, పిల్లలు ప్రతి ఒక్కరూ తమ ముఖము మరియు నడవడిక ద్వారా బాబాను విశ్వంలో ప్రత్యక్షం చేసేందుకు నిమిత్తులుగా అయి ఉన్నారు.

సమయం సమీపిస్తున్న కారణంగా, బాప్‌దాదాకు తన పిల్లలందరిపట్ల ఈ శుభమైన ఆశ ఉంది: నా పిల్లలు ప్రతి ఒక్కరూ తమ పవిత్ర పర్సనాలిటీ (స్వరూపం) మరియు దివ్య గుణాల రాయల్టీతో విశ్వం నలుమూలలలోనూ బాబాను ప్రత్యక్షం చేయాలి. భగవంతుడి శక్తుల అనుభూతి ద్వారా ఈ తమోగుణ కలియుగ వాతావరణమును పరివర్తన చేసి సత్యయుగం రాబోతుందన్న సమాచారాన్ని అందించి అందరినీ హర్షితంగా, భాగ్యశాలిగా చెయ్యాలి!

మరి రండి, మనందరం కలిసి ఈ రక్షా బంధన పావన పర్వం సందర్భంగా దృఢ ప్రతిజ్ఞ చేద్దాం:

1. నేను నా శక్తిశాలి మనసు ద్వారా ప్రతి ఒక్కరి దృష్టి, వృత్తి మరియు కృతిని పరివర్తన చేసే సేవను చేస్తాను.
2. నేను సదా ఉత్సాహ ఉల్లాసాలలో ఉండి ఇతరుల ఉల్లాస ఉత్సాహాలను కూడా పెంచుతాను.
3. నేను మనసులోని వ్యర్థ/చెడు ఆలోచనలను అవాయిడ్ చేసి (దూరంగా ఉంచి) ఈశ్వరీయ అవార్డుకు అధికారిగా అవుతాను.

చెప్పండి, మీరందరూ ఈ పవిత్ర సంకల్పాల కంకణాన్ని ధరిస్తారు కదూ! ఈ సందేశాన్ని మీకు మధుబన్, బేహద్ ఇంటి నుండి పంపిస్తున్నాము. నిమిత్తంగా ఉన్న మధురమైన మా టీచర్ అక్కయ్యలు సోదరసోదరీలకు క్లాసులో ఈ మధుబన్ నుండి వచ్చిన రాఖీను చూపించి, బాప్‌దాదాకు చేసిన ప్రతిజ్ఞలను గుర్తు చేయించి రాఖీ కట్టాలని, నోరు తీపి చేయాలని ఆశిస్తున్నాము. ప్రతి ఒక్కరూ, బాప్‌దాదా మాకు ప్రత్యేకంగా రాఖీను పంపించారని అనుభవం చేయాలి. ఈ శుభ భావనలతో ప్రతి ఒక్కరూ రాఖీ కట్టించుకుని దృఢ సంకల్పమును కూడా తప్పకుండా చెయ్యాలి.

మన మధురమైన గుల్జార్ దాదీగారు మరియు మధువన నివాసులు కూడా మీ అందరికీ రాఖీ శుభాకాంక్షలను తెలుపుతున్నారు.

అచ్ఛా - అందరికీ ప్రియస్మృతులు,

ఈశ్వరీయ సేవలో,

B. K. Janki

(బి.కె.జానకి)